అంబరాన్నంటిన హోలి సంబరాలు

భువనగిరి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం హోలి వేడుకలు అంబరాన్నంటాయి. యువతులు, యువకులు, చిన్నారులు, మహిళలు, వ్యాపారులు, వాకర్స్, క్రీడాకారులు పెద్ద ఎత్తున హోలి వేడుకల్లో పాల్గొని ఒకరినొకరు రంగులు చల్లుకొని హోలి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

- సాక్షినెట్‌వర్క్


భువనగిరిటౌన్ : వేడుకల్లో రాంనగర్‌కాలనీ మహిళలు, చిన్నారులు


భూదాన్‌పోచంపల్లి : పట్టణంలో కేకే వీధిలో హోలి సంబరాలు..


సంస్థాన్ నారాయణపురంలో హోలి ఆడుతున్న యువతులు, యువకులు, గ్రామ ప్రజలు


యాదగిరిగుట్ట : పట్టణంలో రంగులు చల్లుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు


భువనగిరి : హోలి సంబరాలు జరుపుకుంటున్న బీజేపీ నాయకులు


భువనగిరి : పట్టణంలో హోలి సంబరాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు


ఆత్మకూరు(ఎం)లో హోలి ఆడుతున్న మహిళలు


మోటకొండూర్ : హోలి సంబరాలు జరుపుకుంటున్న ప్రజలు


సంస్థాన్ నారాయణపురం : హోలి ఆడుతున్న యువతులు


బొమ్మలరామారం : నాగినేనిపల్లిలో హోలి ఆడుతున్న చిన్నారులు


భువనగిరిటౌన్ : భువనగిరిలో మై ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో..


వలిగొండ : హోలి సంబరాలు జరుపుకుంటున్న ప్రజలు


చౌటుప్పల్‌లోని విద్యానగర్‌కాలనీలో..


రాజాపేటలో హోలి వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు


ఆలేరురూరల్ : ఆలేరు పట్టణంలో..


భూదాన్‌పోచంపల్లి : నేతాజీ యువజన సంఘం నాయకులు


మోత్కూరు : హోలి వేడుకల్లో పాల్గొన్న మోత్కూరు, అడ్డగూడూరు, యాదగిరిగుట్ట ఎస్ఐలు, క్రీడాకారులు


రామన్నపేట : వేడుకలో పాల్గొన్న ఆర్యవైశ్యసంఘం సభ్యులు


సంస్థాన్ నారాయణపురంలో..


అడ్డగూడూరు : లక్ష్మీదేవికాల్వలో హోలి వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు


ఆత్మకూరు(ఎం)లో హోలి ఆడుతున్న చిన్నారులు

క్లుప్తంగా

వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

గుండాల : మండల కేంద్రంలోని శ్రీ అన్నపూర్ణ, కాశీ విశ్వేశ్వరస్వామి, శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాల్లో శుక్రవారం శ్రీ భక్తాంజనేయ స్వామి విగ్రహ యంత్ర ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపూజ అంకురార్పణ, అఖండ దీపారాధన, మంటపారాధన పూజ, అగ్ని ప్రతిష్ఠ వేడుకలు నిర్వహించారు. అనంతరం భక్తులు ధ్వజస్తంభానికి జలాభిషేకం చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో అయిలయ్య, కొడపర్తి భాస్కర్, యాదగిరి, శ్రీనివాస్‌శర్మ, రమేష్ శర్మ, రామచంద్రయ్య, కృష్ణయ్య, శ్రీనివాస్, వెంకన్న, బాలలింగం, మధు, సిద్ధారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించిన సుగంధిని



ఆలేరురూరల్ : మండలంలోని గుండ్లెగూడెం గ్రామానికి చెందిన ముస్తాల సుగంధిని ఇటీవల టీజీపీఎస్సీ ప్రకటించిన ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో సివిక్స్ విభాగంలో ఓపెన్ కేటగిరిలో 6వ ర్యాంక్ సాధించింది. దీంతో ఆమె హైదరాబాద్‌లోని ఫలక్‌నామా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో (బాలికల) గురువారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆమెను తల్లిదండ్రులు, గ్రామప్రజలు అభినందించారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న పెట్టుబడిదారులు


సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

చౌటుప్పల్ రూరల్ : బడా పెట్టుబడిదారులు ఎన్నికల్లో డబ్బులు పంచి గెలిచి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బూర్గు కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని నేలపట్ల, కుంట్లగూడెం, మందోళ్లగూడెం గ్రామాల్లో ప్రజానాట్యమండలి కళాకారులు ఓటుపై చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ మధ్య కాలంలో ఎన్నికలు రాగానే భూర్జువా రాజకీయ పార్టీలు డబ్బు ఉన్న పెట్టుబడిదారులను, బడా వ్యాపారస్తులను పోటీలోకి దించి విచ్చలవిడిగా డబ్బు పంచి గెలుస్తున్నారని ఆరోపించారు. గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం డబ్బును పంచి గెలిచాక ప్రజలకు మొఖం చాటేసి వ్యాపారాలను విస్తరించుకుంటున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు అమ్ముకోకుండా నిజాయితీగా ఓట్లు వేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు రాగీరు కిష్టయ్య, ఎండీ పాషా, గోశిక కర్ణాకర్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధుకృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు శివ, ముత్యాలు, నర్సింహ, మాజీ ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేష్, నాయకులు కొండె శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీ నాయకులపై పోలీసులకు ఫిర్యాదు

భువనగిరిటౌన్ : మార్ఫింగ్ వీడియోలతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.విజయరావు తదితర నాయకులపై ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మార్ఫింగ్ వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు మచ్చుకోట యాదగిరి, రవికిరణ్, మురళి, అనిల్, వర్ధన్ తదితరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టౌన్ ఇన్‌స్పెక్టర్ కె.సురేష్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో ఎన్ఎస్‌యూఐ జాతీయ ప్రతినిధి ఎడమ పవన్, జిల్లా ఉపాధ్యక్షుడు నోముల తరుణ్, జిల్లా కార్యదర్శి ఎడమ ప్రవీణ్, బెండ శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

సమాచారహక్కు చట్టం అమలులో పాలకులు విఫలం

రామన్నపేట : పాలనలో పారదర్శకత కోసం పోరాడి సాధించుకున్న సమాచార హక్కు చట్టంను అమలు చేయడంలో పాలకులు విఫలమవుతున్నారని ఆర్టీఐ ఆక్టివిస్ట్ ఫోరం చైర్మన్ బత్తుల గణేష్ ఆరోపించారు. శుక్రవారం రామన్నపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. చట్టం అమలులోకి వచ్చి 20 ఏళ్లు గడుస్తున్నా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. ఆర్టీఐ కమిషనర్లను నియమించాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద సమాచార బోర్డులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

క్షుద్ర పూజల కలకలం

మోటకొండూర్: మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో శుక్రవారం క్షుద్ర పూజల కలకలం రేగింది. ఓ టెంట్‌హౌస్ ఎదుట నిమ్మకాయలు, పసుపు, ఉల్లిపాయ, వంటి వేసి ఉండటంతో ఉదయం 9గంటల సమయంలో వెళ్లి చూసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. ఎస్సై నాగుల ఉపేందర్ వాటిని పరిశీలించి.. భయాందోళనకు గురికావద్దని స్థానికులకు చెప్పారు. ఇది ఆకతాయిల పనిఅయి ఉండవచ్చని చెప్పారు.

26నుంచి ఆలయ ఉత్సవాలు

ఆత్మకూరు(ఎం): మండలంలోని పోతిరెడ్డిపల్లిలో ఈ నెల 26 నుంచి మూడు రోజుల పాటు జరగనున్న శ్రీకంఠమహేశ్వర స్వామి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తియ్యాయి. ఉత్సవాల్లో మొదటి రోజు అభిషేకాలు, 27న బోనాలు, 28న కల్యాణం ఉంటుందని గౌడ సంఘం అధ్యక్షుడు మక్తాల నర్సయ్య, మాజీ సర్పంచ్ మాధవి మల్లేశంగౌడ్ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

చౌటుప్పల్ రూరల్ : అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను చౌటుప్పల్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల ప్రకారం.. వలిగొండ మండలంలోని గోకారం పరిధిలో మూసీ పరీవాహక ప్రాంతం నుంచి శుక్రవారం ఇసుకను చౌటుప్పల్‌కు తరలిస్తుండగా నేలపట్ల గ్రామ స్టేజి వద్ద ట్రాక్టర్‌ను పట్టుకుని డ్రైవర్ పై కేసు నమోదు చేసి, ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు.

వలిగొండ : గోకారంలోని మూసీ పరీవాహక ప్రాంతం నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పోలీసులు దాడులు చేసి రెండు ట్రాక్టర్లను పట్టుకొన్నారు. అదే గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన సుమారు 35 టన్నుల ఇసుక డంపును కూడా స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై యుగంధర్ తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : పట్టణానికి చెందిన మేడిగ రవి కూతురు హారిక ఎంబీబీఎస్ సీటు సాధించింది. శుక్రవారం 1987–88 మోత్కూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకున్న రవి మిత్రులు అతడి కుమార్తె హారికను అభినందిస్తూ రూ.60వేల ఆర్థికసాయం అందజేశారు. ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

వంశస్తులంతా ఒక చోట చేరి..


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పాశం వంశస్తులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన పాశం వంశస్తుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. వెల్లంకితో పాటు వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న పాశం వంశానికి చెందిన కుటుంబీకులు తమ కూతుళ్లు, అల్లుళ్లను ఆహ్వానించారు. ఒక చోట చేరి ఆనందంగా గడిపారు. మూడేళ్లుగా హోలీ రోజున ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.

శ్రీరామలింగేశ్వర స్వామి కల్యాణమహోత్సవం


స్వామి వారి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో శ్రీరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవారికి పట్టువస్త్రాలు ధరింపజేసి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ఎదుట ఉన్న కల్యాణ మండపంలో స్వామి, అమ్మవారిని ప్రతిష్ఠింపజేసి అర్చకులు లక్ష్మణమూర్తి, హరిబాబుశర్మ, రామలింగంశర్మలు వేద మంత్రాల నడుమ కల్యాణతంతు పూర్తి చేశారు. హోలీ పండుగ, కామదహనం అనంతరం రామలింగేశ్వర స్వామిని పల్లకిలో పట్టణ పురవీధుల గుండా ఊరేగించారు. భక్తులు వేడుకలను కనులవిందుగా తిలకించారు. వేడుకలో మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు, మంజుల, ప్రతినిధులు బయ్యని రాజు, అరవిందరాయుడు, బుక్క వెంకన్న, మిట్టపల్లి నగేష్, సోమ వెంకటేశ్వర్లు, మెట్టు మంగేష్ దంపతులతో పాటు సుమారు 50మంది దంపతులు కల్యాణంలో పాల్గొన్నారు.

కనులపండువగా శ్రీలక్ష్మీనారాయణస్వామి కల్యాణం

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి శ్రీలక్ష్మీనారాయణస్వామి కల్యాణ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తులకు పట్టువస్త్రాలను ధరింపజేసి, ముత్యాల తలంబ్రాలు పోసి మంగళవాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య కల్యాణాన్ని జరిపించారు. కల్యాణాన్ని తిలకించడానికి భక్తులు భారీగా తరలివచ్చారు. అంతకుముందు శ్రీమార్కండేశ్వరస్వామి దేవాలయం నుంచి ఎదుర్కోలు ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కాగా కాంగ్రెస్ జిల్లా నాయకుడు తడక వెంకటేశం, అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేశ్, అంకం మురళి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అంకం వినోద్, ధర్మకర్తలు మోటె మహేశ్, చేరాల సుధీర్‌కుమార్, వేశాల మురళి, కూరపాటి బాబు, నాగయ్య, గునిగంటి సుభాష్‌గౌడ్, పెద్దల ముత్యాలు, రాములు, బాలాజీ, కావ్య, వంగూరి బాలకృష్ణ, పాపని ముత్యాలు, వెంకటేశం, శివకుమార్, జింకల కుమార్, శ్రీను, చెర్కు శ్రీకాంత్, సత్యనారాయణ, చేరాల శ్రీకాంత్, మహేందర్‌రెడ్డి, మణికుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


కల్యాణం జరిపిస్తున్న అర్చకులు, కమిటీ సభ్యులు


కల్యాణం తిలకిస్తున్న భక్తులు

పైపులైన్ లీకేజీతో తాగునీరు వృథా

మోత్కూరు : మండలంలోని అనాజిపురం గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీతో తాగునీరు వృథాగా పోతుంది. గ్రామంలోని యాదవ సంఘం సమీపంలో పైపులైన్ ఐదు రోజుల క్రితం లీకేజీ అయి తాగునీరు వృథాగా పోతుందని ఆ కాలనీవాసులు తెలిపారు. మిషన్ భగీరథ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి సమస్య ఏర్పడకుండా తక్షణమే పైపులైన్ లీకేజీకి మరమ్మతులు చేయించాలని కోరారు.


పైపులైన్ లీకేజీతో వృథాగా పోతున్న తాగునీరు

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు : గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని మానాయికుంట ఎక్స్‌రోడ్డు నుంచి గట్టుసింగారం, ధర్మారం, కోటమర్తి (ఎస్‌హెచ్) వలిగొండ రోడ్డు వరకు రూ.9కోట్లతో బీటీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. శాలిగౌరారం మండలంలోని గురుజాల– చౌళ్లరామారం నుంచి జానకీపురం వరకు రోడ్డు వెంటనే పూర్తి చేయించి ప్రజలకు సౌకర్యం కల్పించామన్నారు. గత ప్రభుత్వంలో కమీషన్లు తీసుకొని మధ్యలో వదిలివేసిన చెక్‌డ్యాంలు కూడా పూర్తి చేశామన్నారు. బిక్కేరు వాగు గోదావరి జలాలు తీసుకొచ్చామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందుల సూర్య, వినోద్‌రెడ్డి, ఇటికాల చిరంజీవి, బాలెంల విద్యాసాగర్, చిత్తలూరి సోమయ్య, పాశం సత్యనారాయణ మంటిపల్లి గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.


బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

ప్రశ్నించే గొంతుకను నొక్కేస్తున్న ప్రభుత్వం


సీఎం ఫ్లెక్సీని దహనం చేస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట : మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం అంటే ప్రశ్నించే గొంతుకను నొక్కే ప్రయత్నమేనని బీఆర్ఎస్ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి అన్నారు. గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని అసెంబ్లీ సమావేశాల నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీని దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అసెంబ్లీలో జగదీష్‌రెడ్డి మాట్లాడుతున్నప్పుడు అనేకసార్లు అధికార పార్టీ ఎమ్మెల్యేలు అడ్డుకొని ఇబ్బంది పెట్టారని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఉన్న ఏకైక ఎమ్మెల్యేను సస్పెండ్ చేయడం అధికార పార్టీ దురహంకారమన్నారు. కార్యక్రమంలో ఆరె శ్రీధర్‌గౌడ్, గడ్డం చంద్రం, వీరేశం, సత్యనారాయణ, శ్రీనివాస్, సతీష్, శారాజీ రాజేష్, ర్యాకల రాజు, చిరంజీవి, సున్నం లక్ష్మయ్య, రాజీరెడ్డి, ఎస్కే నజీర్, రాజశేఖర్, తదితరులున్నారు.